## 23. తషహ్హుద్ తర్వాత నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పై దరూద్

٥٣- «اللَّهُمَّ صَلِّ عَلى مُحَمَّدٍ وَعَلى آلِ مُحَمَّدٍ، كَمَا صَلَّيْتَ عَلى إِبْرَاهِيمَ وَعَلى آلِ إِبْرَاهِيمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ، اللَّهُمَّ بَارِكَ عَلى مُحَمَّدٍ وَعَلى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلى إِبْرَاهِيمَ وَعَلى آلِ إِبْرَاهِيمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ».

**53.** అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్, వ అలా ఆలి ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ, వఅలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదుమ్ మజీద్, అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్, వ అలా ఆలి ముహమ్మదిన్, కమా బారక్త అలా

**ఇబ్రాహీమ, వ అలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదుమ్ మజీద్.**[1]

ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు ముహమ్మద్ కుటుంబీకులపై శాంతిని కురిపించు ఎలాగైతే నీవు ఇబ్రాహీము మరియు ఇబ్రాహీము కుటుంబీకులపై శాంతిని కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు ముహమ్మద్ కుటుంబీకులపై శుభాలు కురిపించు. ఎలాగైతే నీవు ఇబ్రాహీము మరియు ఇబ్రాహీము కుటుంబీకులపై శుభాలు కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. (బుఖారి).

٥٤– «اللَّهُمَّ صَلِّ عَلى مُحَمَّدٍ وَعَلى أَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ، كَمَا صَلَّيْتَ عَلى آلِ إِبْرَاهِيمَ، وَبَارِكْ عَلى مُحَمَّدٍ وَعَلى أَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ، كَمَا بَارَكْتَ عَلى آلِ إِبْرَاهِيمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ».

**54. అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్, వ అలా అజ్వాజిహీ వ దుర్రియ్యాతిహీ కమా సల్లైత అలాఆలి ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మదిన్, వ అలా అజ్వాజిహీ వ దుర్రియ్యాతిహీ, కమా బారక్త అలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదుమ్ మజీద్.**[2]

ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ వారిపై వారి భార్యలపై మరియు ఆయన సంతానంపై శాంతిని కురిపించు. ఎలాగైతే నీవు ఇబ్రాహీము

1. అల్ బుఖారీ అల్ ఫతహ్ 6/408.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 6/407 మరియు ముస్లిం 1/306, పదాలు ముస్లింవి.

కుటుంబీకులపై శాంతిని కురిపించావో, అలాగే నీవు ముహమ్మద్ వారిపై, వారి భార్యలపై మరియు ఆయన సంతానముపై శుభాలు కురిపించు ఎలాగైతే నీవు ఇబ్రాహీము కుటుంబీకులపై శుభాలు కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. (బుఖారీ, ముస్లిం).